క్లుప్తంగా

నేడు బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం

వలిగొండ : ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సైకిల్ యాత్ర ముగింపు సభ కరపత్రం విడుదల


కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్‌ఐ మల్లయ్య

రామన్నపేట : డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల కలిగే అనర్థాలపై యువతను చైతన్యపరుస్తూ డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్‌యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ముగింపు సభ కరపత్రాన్ని ఎస్‌ఐ పి.మల్లయ్య శుక్రవారం విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 20న మండల కేంద్రంలో ముగింపు సభ జరగనుందని, సైకిల్‌యాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవన్, మండల కార్యదర్శి శానగొండ రామచంద్రం, నీల ఐలయ్య, చెన్నోజు వినయ్‌చారి, గంటెపాక శివ, అప్పం సురేందర్ పాల్గొన్నారు.

దాన్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలి

భువనగిరిటౌన్ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని రాంపూర్‌లో బధిర బాలికపై లైంగిక దాడి చేసిన దాన్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళా విభాగం కన్వీనర్ కొత్త లలిత డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దాన్‌సింగ్ బధిర బాలికను నమ్మించి వ్యవసాయ పొలాల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేయడం దారుణమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సాధారణ మహిళలతో పాటు వికలాంగులైన మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. సమావేశంలో సురూపంగా ప్రకాష్, వనం ఉపేందర్, బొల్లపల్లి స్వామి, కొండాపురం మనోహర, పద్మ, పార్వతి తదితరులు ఉన్నారు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి


ఆలయంలో శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : ప్రజలంతా స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. గావ్‌ చలో – బస్తీచలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని పలు కాలనీలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహించారు. 14వ వార్డులో ఉన్న ముత్యాలమ్మ దేవాలయాన్ని నీటితో కడిగారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కృష్ణ, కాసుల వెంకటేశం, కడారి అయిలయ్య, ఊడుగు శ్రీశైలం, నాగరాజు, చెన్నగోని శివప్రసాద్, నవీన్, కొత్త సాయిగణేష్, సన్నీ, గణేష్ పాల్గొన్నారు.

మోదీ వ్యతిరేక విధానాలపై ప్రచారం చేయాలి

భువనగిరిటౌన్ : కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారం చేయాలని సీఐటీయూ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ యాటల సోమన్న పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సీఐటీయూ సోషల్ మీడియా బాధ్యుల సమావేశం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు. లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు జరగబోయే నష్టాన్ని అర్థం అయ్యే పద్ధతులలో కార్మికుల లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, సోషల్ మీడియా నాయకులు తూటి వెంకటేశం, చుక్క మల్లీశ్వరి, మునీశ్వర్‌రెడ్డి, కొండే నర్సింహ, సురేందర్, ప్రణీత్ పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి

బొమ్మలరామారం : రజక కులస్తులకు వ్యక్తి రుణాలు మంజూరు చేసి జీవనోపాధి కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని చీకటిమామిడిలో శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాలలో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముదిగొండ శ్రీనివాస్, ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, వెంకటేష్, బాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పాపులు, భూములు, నగేష్, రాములు పాల్గొన్నారు.

క్రీడా మైదానం సిద్ధం

- రామన్నపేటలో ఎమ్మెల్యే, స్థానిక నాయకుల సహకారంతో ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు


లోతుకుంట సమీపంలో ఏర్పాటు చేసిన క్రీడామైదానం

రామన్నపేట : మండల కేంద్రంలో క్రీడామైదానం త్వరలో క్రీడాకారులకు అందుబాటులోకి రానుంది. దీంతో ఔత్సాహికులైన క్రీడాకారులు తనివితీరా ఆడుకునే అవకాశం దక్కనుంది. అందరికీ అనువైన చోట క్రీడా మైదానం అందుబాటులోకి రావడంతో మండల యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం జనాభా దాదాపు పదివేలపైన ఉంటుంది. మండల కేంద్రంతో పాటు, పరిసర గ్రామాల్లో ఔత్సాహికులైన క్రీడాకారులు చాలా మంది ఉన్నారు. రామన్నపేటలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి 2005 ఏప్రిల్ 10న శంకుస్థాపన కూడా చేశారు. వివిధ కారణాలతో స్టేడియం నిర్మాణం జరగలేదు. దీంతో ఆడుకోవడానికి అవసరమైన మైదానాలు లేకపోవడంతో యువత తమ ఆసక్తిని తగ్గించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం చిన్నగా ఉండడం, ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానం స్థానికులకు ఉపయోగపడకపోవడంతో చేసేది లేక యువకులు ప్రైవేటు స్థలాల్లో చదును చేసుకుని క్రీడలు ఆడేవారు. కాని ఆ స్థలాల యజమానులు కొద్దిరోజులకే సాగు, ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటుండడంతో యువకులు మరింత నిరుత్సాహానికి గురవుతున్నారు.

లోతుకుంట సమీపంలో మైదానం ఏర్పాటు..

స్థానిక యువకులు తాము ఆడుకోవడానికి అవసరమైన స్థలాన్ని కేటాయించి క్రీడా మైదానం ఏర్పాటు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను కోరారు. అందుకు ఆయన ఫిబ్రవరి 10న ఆర్డీఓ శేఖర్‌రెడ్డితో కలిసి లోతుకుంట సమీపంలో సర్వేనంబర్ 704గల స్థలాన్ని పరిశీలించారు. తన సొంత నిధులతో స్థానిక నాయకుల ద్వారా కంపచెట్లను తొలగింపజేసి, మైదానాన్ని చదును చేయించారు. ఎత్తుపల్లాలు లేకుండా మైదానం గట్టిపడడానికి రోలింగ్ చేయించారు. అంతే కాకుండా ప్రత్యేకంగా క్రికెట్ పిచ్‌ను తయారు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. నూతనంగా రూపుదిద్దుకున్న మైదానంలో ఈ నెల 6నుంచి రామన్నపేట ప్రీమియర్ లీగ్ పోటీలను సైతం నిర్వహిస్తున్నారు.

శాశ్వత మైదానం ఏర్పాటు చేయడం హర్షణీయం



ఇప్పటి వరకు సరైన క్రీడా మైదానం లేకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డాము. టోర్నమెంట్లకు వెళ్లినప్పుడే క్రికెట్ ఆడేవాళ్లము. అనువైన మైదానం లేక సరైన ప్రాక్టీస్ చేసేవాళ్లము కాదు. ఎమ్మెల్యే చొరవతో శాశ్వత మైదానం అందుబాటులోకి రావడం హర్షణీయం.

– మోటె నవీన్, క్రీడాకారుడు

యువకుల్లో క్రీడాసక్తి పెరుగుతుంది



క్రీడలతో చాలా ఉపయోగాలు ఉన్నాయి. క్రీడలతో దేహధారుడ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతుంది. ముఖ్యంగా క్రీడల్లో నిమగ్నంకావడం వల్ల మొబైల్స్‌కు దూరంగా ఉంటారు. ప్రశాంతంగా ఉండే క్రీడామైదానం పెద్దలకు వాకింగ్ ట్రాక్‌గా కూడా ఉపయోగపడుతుంది.

– లాల్‌బహదూర్‌శాస్త్రి, తహసీల్దార్ రామన్నపేట

నియోజకవర్గాన్ని పట్టించుకోని బీఆర్‌ఎస్

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : గత పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక బ్రిడ్జి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఐదు నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రూ.4.50కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రూ.18కోట్లతో కొలనుపాక నుంచి జైన మందిరం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు విస్తరణ, మధ్యలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం కొలనుపాకలో గుండె బాలనర్సయ్య–నర్సమ్మ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. సన్నబియ్యంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జై బాపు, జైభీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆడెం సంజీవ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్‌రెడ్డి, నీలం పద్మ, జి.అశోక్, ఆరే ప్రశాంత్, విజయేందర్‌రెడ్డి, ఎజాజ్, వెంకటశ్వరరాజు, కుమార్, సోమిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపునూరి వీరేశం అధ్యక్షతన సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా సముద్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా గార్లపాటి శ్రీనివాస్, సముద్రాల రవి, కోశాధికారిగా సముద్రాల శ్రీను, సహాయ కార్యదర్శిలుగా తోట ప్రశాంత్, పొద్దుటూరి కుమార్, ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాస్, కాశీనాథ్, నాగేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరి మల్లిఖార్జున్, నాగేందర్, సందీప్, మరారిశెట్టి, వెంకటేష్, అశోక్, మల్లేశం, ముఖ్య సలహాకార్యదర్శులు వీరేశం, సత్యం, ప్రకాష్, ఉపేందర్, శ్రీధర్, వెంకటేష్, జగదీష్, అంజయ్య ఎన్నికయ్యారు.

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


మినీట్యాంక్‌బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : యునెస్కో నుంచి అంతర్జాతీయ గుర్తింపు పొందిన పోచంపల్లిని పర్యాటక కేంద్రంగా మరింత తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా పోచంపల్లి పెద్దచెరువు వద్ద రూ.9.75కోట్ల హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టనున్న మినీట్యాంక్ బండ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. అనంతరం పట్టణంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినోబాభావే మందిరం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎండీఏ ఈఈ మోహన్‌సింగ్, డీఈఈ రాజ్‌మోహన్, ఏఈఈ, వెంకన్న, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేశ్, భారత లవకుమార్, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, కుడికాల సృజన, చంద్రశేఖర్‌రెడ్డి, రమేశ్, సందీప్, వెంకటేశ్, కుమార్, శశికళ, సంజీవ పాల్గొన్నారు.

అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు

భువనగిరిటౌన్ : మొదటి దశలో అత్యంత నిరుపేదలకు, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులకు, నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి మున్సిపాలిటీ ఇందిరమ్మ కమిటీ, పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పథకం పారదర్శకంగా, నిరుపేదలకు న్యాయం చేసేలా అమలు కావాలన్నారు. ఎలాంటి పైరవీలకు తావులేకుండా మొదటి దశలో విజయవంతంగా పూర్తి చేయాలని, అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, నాయకులు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేశం, మజహార్, కె.సోమయ్య, బెండ లాల్‌రాజ్, సలావుద్దీన్, ఏజాజ్ ఉన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


రాజాపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి


చౌటుప్పల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

రాజాపేట : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైనత్య మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఉపేందర్, డైరెక్టర్లు, ఏడీఏ శాంతి నిర్మల, ఏఓ పద్మజ, ఏఈఓలు, కిసాన్‌సెల్ ప్రధాన కార్యదర్శి పెంటయ్యగౌడ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి

భూదాన్‌పోచంపల్లి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జలాల్‌పురం సమీపంలో పోచంపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం అమ్మిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. కొనుగోలు కేంద్రం నుంచి రైస్‌మిల్లులకు వెళ్లే ప్రతిలారీకి జీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఏఓ శైలజ, సివిల్ సప్లయ్ డీటీ బాలమణి, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ సద్దుపల్లి బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుక్క దానయ్య, మద్ది అనంతరెడ్డి, సుర్వి వెంకటేశం, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

చౌటుప్పల్ : రైతులకు అందుబాటులో ఉండే విధంగా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పంటను తమ కల్లాల వద్దనే ఆరబోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కో–ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సురేష్, తహసీల్దార్ హరికృష్ణ, వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బుచ్చిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, పీఏసీఎస్ సీఈఓ రమేష్, ఏఈఓ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సాగిస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని గుండ్లబావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, డైరెక్టర్లు బోయ వెంకట్, శ్రీకాంత్, ఢిల్లీ చంద్రకళ, బాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన


చౌటుప్పల్ : అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెట్రోల్ బంక్‌లలో అగ్నిప్రమాదాల నివారణపై శుక్రవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్‌లలో జరిగే అగ్నిప్రమాదాలపై, స్పందించే విధానాన్ని వివరించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ భీముడు కోరారు. కార్యక్రమంలో సిబ్బంది ఎస్.రామచంద్రం, జితేందర్, రవీంద్రనాయక్, మహేందర్‌రెడ్డి, జె.అంజయ్య తదితరులున్నారు.

అవగాహనతో ప్రమాదాలను నివారించొచ్చు

చౌటుప్పల్ : అవగాహనతో ప్రజలు అగ్ని ప్రమాదాలను నివారించొచ్చని అగ్నిమాపక అధికారి పి.నరహరి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలో పలు ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు, ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తులను సురక్షిత ప్రాంతాలకు ఏ విధంగా తరలించాలన్న అంశాలపై విద్యానగర్‌కాలనీలో ఉన్న ప్రశాంతి ఆసుపత్రిలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో డి.దిలీప్‌కుమార్, జి.నాగరాజు, కె.రాంబాబు, వి.పాండు, బి. రమేష్ పాల్గొన్నారు.

ప్రమాద సమాచారాన్ని వెంటనే అందించాలి

రామన్నపేట : అగ్నిప్రమాదం జరిగిన వెంటనే 101 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణలో అగ్నిప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యోగులు, రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ ఉద్యోగులు రామనర్సయ్య, షఫీ, జి.రవి, కృష్ణ, పాండు, నరేష్, వెంకటేశం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

మోటకొండూర్ : రోడ్డు పక్కన నిలిపిఉన్న మహేంద్రా ట్రాలీ వాహనాన్ని బైక్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ నాగుల ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వర్టూర్ గ్రామానికి చెందిన పల్లె సోమేశ్వర్ తన ద్విచక్రవాహనంపై మోటకొండూర్ నుంచి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు పక్కన ఆగిఉన్న మహేంద్రా ట్రాలీ వాహనాన్ని ద్విచక్ర వాహనంతో ఢీకొట్టాడు. దీంతో సోమేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108లో భువనగిరికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రై డే వేడుకలు


భువనగిరిటౌన్ : తాతానగర్‌లో మున్నా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు


భువనగిరి : పట్టణంలోని గాస్పెల్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


అడ్డగూడూరు : వెల్దేవిలో ప్రార్థనలు..


యాదగిరిగుట్ట రూరల్ : సైదాపురం చర్చిలో..

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


ఆలేరురూరల్ : మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం కావడంతో మరోసారి కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గతంలో ఎడారిగా ఉన్న ఆలేరు నియోజకవర్గం కాళేశ్వరం నుంచి కొండపోచమ్మ, మల్లన్నసాగర్ రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలు తెచ్చి ఈ ప్రాంతంలోని చెరువులను నింపి సస్యశ్యామలం చేశారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే జల కళ ఉట్టిపడిందని నేడు కుంటలను కాలువలు చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయన్నారు. గ్రామగ్రామాన ప్రజలు మళ్లీ కేసీఆరే సీఎం కావాలని అంటున్నారని తెలిపారు. సమావేశంలో కల్లూరి రాంచంద్రారెడ్డి, వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్, బొట్ల పరమేశ్వర్, ఎం.మల్లేశం, రాంనర్సయ్య, కుండె సంపత్ పంతం కృష్ణ, బాలస్వామి, దొంతిరి సోమిరెడ్డి, మొరిగాడి వెంకటేష్, బానుచందర్, గ్యాదపాక నాగరాజు, బక్క రామ్‌ప్రసాద్, జూకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, మురళి పాల్గొన్నారు.

ప్రజలు కేసీఆర్ పాలను కోరుకుంటున్నారు

రాజాపేట : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన మాజీ సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతారెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడానికి తంటాలు పడుతున్నారని, పథకాలు అమలుకు నోచుకోక కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ రజతోత్సవం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, భాస్కర్, మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, సంతోష్, వీరేషం పాల్గొన్నారు.


రాజాపేట : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్, పక్కన మాజీ ఎమ్మెల్యే సునీత

పోస్టర్ల ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్లను శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడారు. పార్టీ స్థాపించి 25సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ సభ నిర్వహిస్తుందని తెలిపారు. సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేష్, నాయకులు కొండా సోమల్లు, మర్రి అనిల్‌కుమార్, దాసరి తిరుమలేష్, నేర్లకంటి మత్స్యగిరి, పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

'గుట్ట'లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

యాదగిరిగుట్ట : పట్టణంలోని 12వ వార్డులో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్, గుడ్ల వరలక్ష్మి, కలకుంట్ల శేఖర్, బొజ్జ సాంబేష్, బందారపు భిక్షపతి, బూడిద భాస్కర్, హేమేందర్‌గౌడ్, సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, కసూర్తి తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి


మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ జె.యాకయ్య

భువనగిరిటౌన్ : ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆడిట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జె.యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 15శాతం కేటాయించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి, కోశాధికారి ముత్యాలు, కన్వీనర్ కంచి రవికుమార్, జిల్లా కార్యదర్శులు కే.శ్రీనివాస్, శ్రీదేవి, ఆడిట్ కమిటీ సభ్యులు జి సిద్ధులు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్‌కుమార్, స్టడీ సర్కిల్ కన్వీనర్ పి.మురళి, అకాడమిక్ కమిటీ కన్వీనర్ పి.గోపాలకృష్ణ, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.అనిత, సీహెచ్ పరమేశం, బి.నర్సిరెడ్డి, వెంకటేశం, శివ, నారాయణ, వెంకటేశ్వర్లు, మల్లేశం పాల్గొన్నారు.